ప్రచురణయోగ్యము కాని

**భారత దేశ సర్వోన్నత న్యాయస్థానము**
**క్రిమినల్ అప్పీల్లేట్ అధికార పరిధి**
**క్రిమినల్ అప్పీల్ సంఖ్య-11/2008**

బండారు రమేశ్ ......... అప్పీలుదారుడు

మరియు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము ......... ప్రతివాది

**తీర్పు**

**ప్ర ఫుల్లా సి. పంత్.న్యాయమూర్తి**

మొదటి అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి , హైదరాబాద్ నందలి సెక్షన్ 302 ,380 మరియు 411 నందలి ఇండియన్ పీనల్ కోడ్ క్రింద బండారు – రమేశ్ పై దోషనిర్ధారణ మరియు శిక్షను ఖరారు చేయగా , అట్టి ఉత్తర్వును తేది.15-12-2006న హైదరాబాద్ నందలి ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానము కొట్టి వేసినది. అప్పీలుదారుడు సదరు ఉత్తర్వును సవాలు చేసినాడు.

2. మేము కక్షిదారుల ప్రాజ్ఞ న్యాయవాదులను వినినాము మరియు సాక్ష్యాధారాలను పరిశీలించినాము.

3. ప్రాసిక్యూషన్ వారి కథనం సంక్షిప్తంగా , అప్పీలుదారుడు బండారు రమేష్ ,రజినీకాంత్ (మృతుడు) యొక్క మామ తేది. 01-09-2001 రోజున సుమారు 6.00 గంటలసమయంలో అప్పీలుదారుడు మృతుని ఇంటికి వెళ్లినాడు , మరియు వారు హాలులో నిద్రించినారు. మరుసటి రోజున, సుమారు ఉదయం 9.00 గంటలకు, మృతుని తల్లి కూరగాయలు కొనుటకు మార్కెట్ కు వెళ్లి సుమారు 10.00 గంటలకు తిరిగి వచ్చినది ఆ సమయంలో తన కొడుకు రజనీకాంత్ అక్కడ లేడని గుర్తించినది. ఆమె తన కొడుకు గురించి అప్పీలుదారుని ఆరా తీయగా , అతనిని (మృతుడు) 'పాన్'(కిళ్లీ) తెచ్చుటకు పంపియున్నట్లుగా చెప్పినాడు. సాయంత్రము వరకు రజనీకాంత్ తిరిగి

రానందున, అప్పీలుదారునితో కలసి , బి. లక్ష్మి బాయి , తన కొడుకును వెదుకుట మొదలు పెట్టినది సాయంత్రానికి తిరిగి వచ్చినది. ఆ తరువాత , ఒంటరిగా వెతికినది మరియు ఇంటి తాళ ం చెవులు అప్పీలుదారుని వద్ద వుంచినది. ఆమె 6.30 గంటల వరకు తన కొడుకును కనుగొన లేక పొగా తను యింటికి తిరిగి వచ్చినది , కానీ అప్పీలుదారుడు తాళ ం చెవితో వెళ్లిపోయినట్లు గుర్తించినది మరియు ఇల్లు తాళం వేసి ఉన్నది. ఆ తర్వాత మంగల్ హాట్ పోలీస్ స్టేషనుకు వెళ్లిఫిర్యాదు చేసినది (ఇ.ఎక్స్.పి-1) ఈ ఫిర్యాదుపై క్రైమ్ నెం. 245/2001 రిజిస్ట్రరు చేయబడినది. సుమారు 7.30 గంటలు రాత్రి పోలీసులు ఆమె ఇంటికి వచ్చి ఇంటి తలుపులు పగుల గొట్టి తెరిచినారు , ఆ తాళములు అప్పీలుదారుని వద్దఉండిపోయినవి.తనిఖీ చేయుటలో పోలీసులు మంచము క్రింద ఒక దుప్పటిని గుర్తించి, మరియు దానిని తొలగించగా , రజినీకాంత్ చచ్చి పడియున్నట్లు గుర్తించిబడినది . అదే సమయంలో పి.డబ్ల్యు-1 బి.లక్ష్మి బాయి తన సోదరునితో మాట్లాడటానికి ఫోన్ చేయ ప్రయత్నంగా టెలిఫోన్ కనెక్షన్ వైరు కత్తిరించబడి ఉన్నది.పోలీసులు రజినీకాంత్ యొక్క మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు మరియు దర్యాప్తు నివేదిక తయారు చేసిన తదుపరి దానిని ఉస్మానియా ఆసుపత్రి మార్చరీకిపంపినారు. పోలీసుల ఆదేశాల మేరకు , పి.డబ్ల్యు-1 బి.లక్ష్మి బాయి బీరువా తెరిచినది , మరియు రూ. 80 ,000/-ల డబ్బు , ఒక జత బంగారు కంకణములు ఒక బంగారు గొలుసు , మరియు ఒక బంగారు ఉంగరము పోయినట్లు వెల్లడైనది.

4. మృత్తిడి శవ పరీక్ష తేది. 03-09-2001న , పి.డబ్ల్యు-7 , డా . పి.విద్యాసాగర్ చే జరుపబడినది ఆయనే శవ పరీక్ష నివేదిక (ఇ.ఎక్స్.పి-6) తయారు చేసినారు. తేది. 07-09-2001 రోజున అప్పీలుదారుడు అరెస్టు చేయబడినాడు మరియు ఆయన చెప్పిన మీదట రూ. 70 ,600/-లు డబ్బు మరియు బంగారు నగలు స్వాధీన పర్చుకున్నారు. ఇంటి తాళం చెవులు కూడా అతని నుండి స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తు ముగిసిన తరువాత ,ఐ.పి.సి. సెక్షన్లు 302 మరియు 380 క్రిందశిక్షింపబడు నేరములకు సంబంధించి అతనిపై విచారణ నిమిత్తం చార్జిషీటు దాఖలు చేసినట్లున్నది. అప్పీలుదారునికికాపీలు అందచేసిన తరువాత సెషన్స్ కోర్టుకు విచారణ కొరకు పంపినట్లు అనుపించుచున్నది. పైన చెప్పిన నేరములకుసంబంధించి , క్రింది కోర్టుకుతాను నేరస్తుడిని కాదని, మరియు విచారణ జరపాలని కోరినాడు.

5. నేరారోపణనురుజువు చేయుటకు , ప్రాసిక్యూషను వారు పి.డబ్ల్యు-1 బి. లక్ష్మిబాయి (సమాచారకర్త) పి.డబ్ల్యు-2 టి.దేవేందర్ (సమాచార కర్త యొక్క సోదరుడు) , పి.డబ్ల్యు-3 చత్రుసింగ్, (పొరుగు వారు) పి.డబ్ల్యు-4 సయ్యద్ అసదుల్లా

హుస్సేని, పి.డబ్ల్యు–5 ఎం. మల్లేశ్వర రావు , పి.డబ్ల్యు–6 జయసింగ్ , పి.డబ్ల్యు–7 డా .పి. విద్యాసాగర్ రావు ( శవ పరీక్ష నిర్వహించిన వారు ) పి.డబ్ల్యు–8 టి. సురేష్ (సైంటిఫిక్ ఆఫీసరు , ఆర్.ఎఫ్.ఎస్.ఎల్. గుంటూరు)పి.డబ్ల్యు–9 పుజారి శ్రీ లింగమయ్య, పి.డబ్ల్యు–10 కె.మల్లేశ్ కుమార్ (ఫోటో గ్రాఫర్) పి.డబ్ల్యు–11 సబ్ ఇన్స్ పెక్టర్ , ఎస్.ఆర్.దామోదర్ రెడ్డి ( నేరము రిజిస్ట్రరు చేసిన వారు ) పి.డబ్ల్యు–12 ఎం.గురప్ప మరియు పి.డబ్ల్యు–13 ఇన్స్ పెక్టర్ పి.వి. రాధాకృష్ణ ( నేర దర్యాప్తు చేసిన వారు )

6. ప్రాసిక్యూషన్ సాక్ష్యుల యొక్క సాక్ష్యము మరియు నిరూపితమైన డాక్యుమెంట్లు సెక్షన్–313 సి.ఆర్.పి.సి. క్రింద నేరస్థునికి వినిపించుట జరిగినది. అప్పుడు అతను అవి అన్నియు అబద్ధములని జవాబు ఇచ్చినాడు. కక్షిదారులనువినిన తదుపరి , విచారణ కోర్టు ,ఐ.పి.సి. సెక్షన్లు 302 , 380 మరియు 411లకు లోబడి శిక్షర్హమైన నేరారోపణలపై నిందితుడు అపరాధియని గుర్తించినది , శిక్ష గుర్తించిన విచారణపై ఆయననుయావజ్జీవిత ఖైదు విధింపు మరియు రూ.200/–లు జరిమానా చెల్లించవలెనని ఆదేశించబడినారు , చెల్లించని యెడల (సెక్షన్ 302 ఐ.పి.సి. క్రింద) ఒక నెల సాధారణ జైలు ,ఐదు సంవత్సరములు కఠిన కారాగార శిక్ష మరియు రూ. 200/– జరిమానా , చెల్లించనియెడల (సెక్షన్ 380 ఐ.పి.సి. క్రింద) ఒక నెల సాధారణ జైలు శిక్ష మరియు రూ.100/–లు జరిమానా,చెల్లించని యెడల పదిహేను దినములు సాధారణ జైలు శిక్ష (సెక్షన్ 411 ఐ.పి.సి. క్రింద)విధించినారు.

7. పైన పేర్కొన్న నిందితునకు వ్యతిరేకముగా మొదటి అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి , హైదరాబాద్, తేది. 19–04–2005లో జారీ చేసిన సెషన్సు కేసు నెం. 104/2004 నందలి తీర్పు మరియు ఉత్తర్వు వలన వ్యధితుడై , హైకోర్టులో అప్పీలు వేసినాడు. అట్టి హైకోర్టు వేసిన దరిమిలా , సదరు ఉత్తర్వును సవాలు చేస్తు స్పెషల్ లీవు ద్వారా ఈ అప్పీలు వచ్చినది.

8. పైన చెప్పబడిన వాస్తవముల నుండి రుజువైనట్లుగా , పరోక్ష సాక్ష్యాధారాలపై ఈ కేసు ఆధారపడి యున్నది హత్య జరుగుటకు ఎటువంటి ప్రత్యక్ష సాక్ష్యము లేదు. చర్చ ఇంకా కొనసాగించుటకు ముందు, పి.డబ్ల్యు–7 డా.పి. విద్యాసాగర్ గుర్తించిన,మరియు నమోదు చేసిన, శవ పరీక్షకు ముందు మృతుని శరీరముపై గమనించిన గాయములను గురించి చెప్పకొనుట సంగతమైనదేనని మేము ఆలోచించు చున్నాము అవి క్రింద తిరిగి పొందు పరచబడినవి : –

“(1) మెడ క్రి ంది భాగంలో చుట్టూ థైరాయిడ్ కార్టిలేజ్ క్రిందిగా , సమానతరంగా ఉన్న 32 సెంటిమీటర్ ల పొడవు మరియు 2 నుండి ½ సెంటిమీటర్ తేడాలో ఉన్న బిగించినట్లుగా ఉన్న , శవ పరీక్షకు ముందు,కన్పించుచున్న గుర్తు.

(2) అట్టి గుర్తు , కుడి మస్టోయిడ్ కు 6సె.మీ కుడి చెవికి 8సె.మీ క్రిందిగా , దవడకు కుడి ప్రక్కన 8సె.మీలు,క్రిందిగా,మెడపొడవునా గడ్డానికి 8సె.మీ క్రింద,సూప్రాస్టేర్న నాచ్ కి 9 సె.మీ లు పై భాగాన దవడ యొక్క కుడివైపు కోణమునకు 6సె.మీ క్రింద , ఎడమ చెవికి 6సె.మీ క్రింద మరియు ఎడమ నస్టెరోక్రింద 7 సె.మీవద్ద

(3) ముందు భాగమున 2 సె.మీ లిగేచర్ గుర్తు క్రింద ,0.25 X 0.25 సె.మీ గీసుకుని పోయినట్లు అనేక గాయములున్నవి.

(4) 7 సె.మీ పొడవు , 2సె.మీ వెడల్పు కలిగిన లిగేచర్ మార్కు మెడ క్రింది భాగమునకు మధ్య లైను నుండి పై లిగేచర్ మార్కుక్రింద1సె .మీ వరకు విస్తరించు చున్నది.

(5) లిగేచర్ గుర్తు ఎరుపు బ్రౌన్ మరియు చర్మము కాగితం లా ఉన్నది.

(6) మార్కు యొక్క రెండు అంచులు అరిగిపోయి ఉన్నవి.

(7) చర్మము క్రింది పొర నలిగి ఉన్నది.

(8) పెదవుల లోపలి భాగము నలిగిపోయి ఉన్నది.

9. మెడికల్ ఆఫీసర్ (పి. డబ్ల్యు–7) అభిప్రాయములో , మృతుడు గొంతు నులుముట వలన ఊపిరాడక చనిపోయినాడు. రికార్డులో ఉన్న వైద్య సంబంధిత సాక్ష్యమును బట్టి మృతుడు హత్య కారణముగా చనిపోయినట్లు ధృవీకరించ బడుచున్నది.

10. అప్పీలుదారుడు మృతుని హత్య చేసినట్లు మరియు డబ్బు మరియు నగలు దొంగిలించినట్లు మరియు వాటిని తిరిగి అతని నుండి పొందినట్లు , స్వాధీనము చేసుకున్నట్లుగా కూడా క్రింది కోర్టు అభిప్రాయపడినట్లుగా, ప్రాసిక్యూషన్ నేరారోపణలను విజయవంతంగా నిరూపించినది లేదా అనునది మనము ప్రస్తుతం పరిక్షించవలసియున్నది. రికార్డులోని సాక్ష్యాధారములఈ క్రింది ఏడు పరిస్థితులు అప్పీలుదారునికి వ్యతిరేకముగా నిరూపితమైనవి : –

(i) అప్పీలుదారుడు మృతుని ఇంటికి తేది. 01–09–2001న వచ్చినాడు మరియు తేది. 01–09–2001 మరియు 02–09–2001 మధ్య రాత్రి అక్కడే వుండినాడు.

(ii) ఆ విషాధ రాత్రి ,మృతుడు అప్పీలుదారునితో పాటు కలసియుండి ,ఇంటిలోఆఖరి సారి కన్పించినాడు.

(iii) మరుసటి రోజు ఉదయం, పి.డబ్ల్యు-1 బి.లక్ష్మీబాయి, మృతుని గుర్తించి ప్రశ్నించినప్పుడు అప్పీలుదారుడు, అతను పాన్ షాపుకు వెళ్లినట్లుగా చెప్పి తప్పు దారి పట్టించాడు.

(iv) మధ్యాహ్నసమయంలో,బి.లక్ష్మీబాయి (పి.డబ్ల్యు-7) అప్పీలుదారుని వద్ద ఇంటి తాళాలు ఉంచినది.

(v) పి.డబ్ల్యు-1, 6.30 గంటల రాత్రి ఇంటికి తిరిగి రాగా , ఇంటి తాళాలతో అప్పీలు దారుడు వెళ్ళిపోయినట్లు గుర్తించినది.

(vi) రాత్రి 7.30 గంటలకుపోలీసులకు ఫిర్యాదు , చేయగా, పోలీసులు వచ్చి ఇంటి తలుపు పగుల గొట్టి తలుపులు తెరిచినారు మరియు మృతుడు రజనీకాంత్ యొక్క మృతదేహం దుప్పటితో కప్పబడి మంచం క్రింద కనుగొనబడినదిమరియుఇంటిలోఉన్నడబ్బుమరియు నగలు కూడాపోయినట్లు గుర్తించబడినది.

(vii) అప్పీలుదారుని అరెస్టు తరువాత , అతని ద్వారా చాలా భాగము డబ్బు మరియు నగలు స్వాధీనము జరిగినది.

11. నిరూపితమైనపై పరిస్థితులను పరిగణించినట్లయితే , అప్పీలుదారునికి వ్యతిరేకముగా ఉన్న వరుస పరిస్థితులను బట్టి మేము క్రింది కోర్టులతో ఏకీభవించు చున్నాము, ఐ.పి.సి. లోని సెక్షన్లు 302, 380 మరియు 411 ల క్రింద శిక్షర్హమైన నేరారోపణలు నిరూపణను పూర్తి చేయును.

12. అప్పీలుదారుని ప్రాజ్ఞ న్యాయవాది శ్రీ ఎస్.ఎన్.భట్ , తన వాదనలో , అప్పీలు దారుడే కనుక హత్య లేక దొంగతనము చేసియున్నట్లయితే ఇంటి నుండి పారిపోయి ఉండే వాడని , కానీ ఆయన ఇంటిలోనే,బి.లక్ష్మీబాయి పి.డబ్ల్యు-1 కూరగాయలు కొనుక్కొని వచ్చిన తరువాత వరకు , ఉదయం 10.00 గంటల వరకు అతను ఇంటిలోనే ఉన్నాడని మరియు సాయంత్రము వరకు ఆమెతో కలసి,వెదికినాడని, చెప్పినారు, పి.డబ్ల్యు-1 బి.లక్ష్మీబాయి చెప్పినట్లుగా, రికార్డులో ఉన్నట్లు మృతునికి తన సోంత సోదరునితో సత్ స ంబంధాలు లేవని , అతను విడిగా ఉంటున్నాడని , ఆ కారణంగా మూడవ వ్యక్తి వలన హత్యాగా వించబడుటను కొట్టివేయలేమని వాదించినారు. అప్పీలుదారుని ప్రాజ్ఞ న్యాయవాది యొక్క ప్రతివాదనను మేము పరిశీలించినాము. మా అభిప్రాయములో రజనీకాంత్ (మృతుడు) పాన్ షాపుకు వెళ్లినట్లు , పి.డబ్ల్యు-1 లక్ష్మీబాయినిపాన్ షాపుకు వెళ్లినట్లుగా తప్పుదారి పట్టించకుండా ఉన్నట్లయితే , ప్రాసిక్యూషన్ కథనంలో సముచితమైన అనుమానము కలుగ చేయుటలో, అప్పీలుదారుని పక్షములో ప్రస్తావించిన వాదనలు ఆమోదించ బడి ఉండేడివి. కానీ

పి.డబ్ల్యు-1ను తప్పుదారి పట్టించుట ఆమెతో కలసి మృతుని కొరకు వెదుకులాడునట్లు నటించుట ఆ తరువాత సాయం కాలము తాళం చెవితో ఇంటిని వదలి పెట్టి వెళ్లుట , మరియు ఆయన ద్వారా స్వాధీనములు వంటి పైన పేర్కొన్న వరుస పరిస్థితులను అప్పీలుదారునికి వ్యతిరేకముగా గ్రహించుట మాకు సులభతరమైనది. ఆ ప్రకారంగా, పరిస్థితుల వరసలో ఎటువంటి భంగము మాకు కనుపించుట లేదు మరియు క్రింది కోర్టు నిర్ణయమును విభేదించుటకు ఎటువంటి కారణము కనుపించుట లేదు.

13. **హనుమంత్ గోవింద్ నర్గు ండ్కర్ మరియు ఇంకొకరు మరియు స్టేట్ ఆఫ్ మధ్యప్రదేశ్**(ఎ.ఐ.ఆర్. 1952 ఎస్.సి.సి. 343 ), కేసును శ్రీ భట్ మా దృష్టికి తీసుకుని వచ్చినారు మరియు పరోక్ష సాక్ష్యము విషయములో నేరము యొక్క నిర్ణయమునకు వచ్చిన పరిస్థితులు ఏవైతో ఉన్నావో, అవి నిర్ధారించబడుట మాత్రమే , కాక నిందింతుని నేర ప్రమేయముతో మాత్రమే సంగతమై ఉండవలెను. మేము రికార్డులోని సాక్ష్యాధార ములను జాగరూకతతో పరిశీలించినాము మరియు మొత్తము పరిస్థితులు అన్నీ నిరాటంకముగా అప్పీలుదారుని వైపే వేలెత్తి చూపుచున్నది వేరెవరి వైపున కాదు, అందువలన , హనుమంత్ గోవింద్ (పైన చెప్పిన) కేసు , ప్రస్తుత కేసులో అప్పీలు దారునికి ఏ కొద్ది గాను సహాయ పడదు.

14. పైన చెప్పబడిన కారణములను బట్టి , మా దృష్టిలో , అప్పీలు కొట్టి వేయ బడవలసినదే ఆ ప్రకారంగా అప్పీలు కొట్టి వేయబడినది.

........ (న్యాయమూర్తి)

[ఎన్. వి. రమణ ]

........ (న్యాయమూర్తి)

[ప్రఫుల్ల సి. పంత్ ]

న్యూఢిల్లీ;
మే, 8, 2017.

**గమనిక :-** స్థానిక భాషలో అనువదించబడిన తీర్పు అతడు/ఆమె యొక్క స్థానిక భాషలో అర్థం చేసుకోవడానికి మాత్రమే పరిమితము. ఇది ఏ ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు. అనువదించిన స్థానిక భాష తీర్పు మూలమునకు ఆంగ్లములో గల తీర్పు ప్రామాణికమైనది.